సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శనివారం 31, ఆగస్టు 2024 పేజీలు - 8


# నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌కు భారీగా పెరుగుతున్న వరద



హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లాలోని బహుళార్థక సాధక ప్రాజెక్టు నాగార్జున సాగర్‌కు ఎగువ నుండి వరద ఉధృతి పెరగడంతో 26 క్రెస్టు గేట్లు ఎత్తి 3,33,864 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 589.50 అడుగులుగా ఉంది.పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టిఎంసిలు కాగా ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలుగా ఉంది.ఇన్ ఫ్లో 2,98,327 క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 3,81,323 క్యూసెకులుగా ఉంది.

### నా శక్తి మేరకు భువనగిరి పార్లమెంట్ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల ద్వారా

# నీరు అందించి ప్రాంతాన్ని సస్యశ్యామలంగా చేస్తా

### - నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





భువనగిరి, మేజర్‌న్యూస్ : నా శక్తి మేరకు భువనగిరి పార్లమెంట్ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, ప్రాంతాన్ని సస్యశ్యామలంగా ఉండడానికి, రైతులకు అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అనాజీపురం గ్రామ శివారులో ఉన్న న్యూ డైమెన్షన్ స్కూల్ లోభువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనుల పైన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన కాళేశ్వర ప్రాజెక్టు కూలిపోవడం ప్రశ్నార్ధకమని, మెడిగడ్డ, సుందిళ్ళ బ్యారేజీల భవిష్యత్తు ప్రశ్నార్ధకమన్నారు. గందమల్ల ప్రాజెక్టును మంజూరు చేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి భువనగిరి పార్లమెంట్ లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తాని, చెరువులను కబ్జా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఎంతటి వారైనా చెరువు కబ్జా చేస్తే వదిలి పెట్టమన్నారు. అదేవిధంగా బునాదిగాని, పిల్లయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువలకు ఎన్ని నిధులైన ఖర్చు చేసి పూర్తి చేస్తామన్నారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి సోనియా గాంధీ చేతుల మీద ప్రారంభింస్తామన్నారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి 2026 నాటికి ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని రైతు రుణ మాఫీ కింద 18 వేల కోట్ల విడుదల చేశాం..వివిధ కారణాలతో 13 వేల కోట్లు పెండింగ్ ఉన్నాయి, ఇంకా 500 కోట్లు రూపాయల అయిన అందరికి రుణమాఫీ అమలు చేస్తామన్నారు. నలబై రోజులలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామన్నారు. రాబోయే పదిహేను రోజులల్లో తెల్ల రెషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు ఇస్తామ న్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరంలలో 15 వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. ఇరవై ఐదు రోజులలో 18 వేల కోట్లు రుణమాఫీ చేశామన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన ఎనిమిది నెలకే తట్టుకోలేక పోతున్నారని చెప్పారు. ధరణి ప్రక్షాళన చేసి..ఆర్ఓఆర్ చట్టం దేశానికి రోల్ మోడల్ చేస్తామన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డిని ముఖ్యమంత్రి అని సంభోదించారు. నా నాలుక పైన నల్లటి మచ్చలు ఉన్నాయి నేను ఏమి అంటే అది అవుతుంది అని మా అమ్మ చెప్పిందని ఇప్పుడు కాకపోయినా ఎప్పుడో ఒకసారి భవిష్యత్తులో ముఖ్యమంత్రి అవుతారు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సంభోదించిన రాజగోపాల్ రెడ్డి. ముందుగా హెలి కాప్టర్లో బునాదిగాని కాలువను పరిశీలించారు. హెలిపాడ్ వద్ద మంత్రులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, జిల్లా కలెక్టర్ హనుమంతు జిండగేలు పూల గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని, వచ్చేవారం నాటికి ప్రతి మున్సిపల్ కమీషనర్ కసీనం 50 దరఖాస్తులైన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ అంశాలపై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరుకాని దేవరకొండ మున్సిపల్ కమీషనర్, నకిరేకల్ మున్సిపల్ కమీషనర్, టిపిఓ ఇంజనీర్ రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లకు మెమో జారీ చేయాలని ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీలు, మండాలలలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం చేయాలని, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడివోలు ఎల్ఆర్ఎస్ బృందాలతో సమన్వయం చేసుకొని ఎక్కువ దరఖాస్తులు పరిష్కరించేలా చూడాలని చెప్పారు.

మిగతా 2లో

# సీఎంఆర్ డెలివరీ విషయంలో రాజీపడేది లేదు

### సెప్టెంబర్ 30 నాటికి మిల్లర్లు వానాకాలం, యాసంగి లక్ష్యాన్ని పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సెప్టెంబర్ 30 లోపు గత వానాకాలం, యాసంగికి సంబంధించిన సిఎంఆర్ డెలివరీని రైస్ మిల్లర్లు పూర్తి చేసితీరాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన జిల్లాలోని రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సీఎంఆర్‌పై సమావేశం నిర్వహించారు. మిల్లర్లు, ప్రభుత్వ సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం పూర్తవుతుందని అందువల్ల సీఎంఆర్ డెలివరీ విషయంలో మిల్లర్లు బాధ్యతగా పనిచేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితులలో ధాన్యం దుర్వినియోగం అయ్యే పరిస్థితి తీసుకురావద్దని, ప్రభుత్వం నుండి తీసుకున్న మొత్తం తిరిగి ప్రభుత్వానికి చెల్లించే విధంగా మిల్లర్లు కృషి చేయాలని ఎవరైనా ధాన్యం విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు దృష్టికి వస్తే తమ దృష్టికి తీసుకురావాలని, సీఎంఆర్ విషయాన్ని మిల్లర్లు ముఖ్యమైన అంశంగా తీసుకోవాలని, జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లో చెడ్డపేరు తీసుకురావద్దని ఆయన కోరారు. అలాగే 2022-23 సంవత్సరానికి సంబంధించిన వేలం ధాన్యాన్ని సైతం టెండర్లు పొందిన మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలని, ఈ విషయమై వచ్చే బుధవారం సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏ సీజన్ ధాన్యాని అదే సీజన్లో సీఎంరా డెలివరీ చేయాలని ఆదేశించడం జరిగిందని, గత వానాకాలం, యాసంగికి సంబంధించిన సిఎంఆర్ సెప్టెంబర్ 30 లోపు పూర్తి చేయాలన్నారు. వానాకాలంకి సంబంధించి 2,16,000 మెట్రిక్ టన్నులకు గాను 1,62,00 మెట్రిక్ టన్నులు సీఎంఆర్‌ను మిల్లర్లు చెల్లించారని, ఇంకా 54,000 మెట్రిక్ టన్నులు చె ల్లించాల్సి ఉందని, యాసంగికి సంబంధించి 2,21,000 మెట్రిక్ టన్నులకు గాను 1,25,000 మెట్రికల్ టన్నులు డెలివరీ చేశారని ఈ రెండు సీజన్లకు సంబంధించిన సీఎంఆర్‌ను వేగవంతం చేయాలని కోరారు. జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పుడు కార్పోరేషన్ ఆఫ్ ఇండియా క్వాలిటీ కంట్రోల్ ఏజిఎం డాక్టర్ రాఘువేంద్ర సింగ్, ఎఫ్‌సిఐ మేనేజర్ శ్రీనివాసరావు, నల్గొండ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, నల్గొండ సెక్రటరీ భద్రాద్రి, మిర్యాలగూడ సెక్రటరీ బాబి, పౌరసరఫరాల ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

# ఉమ్మడి నల్గొండ యోగ క్రీడోత్సవాలు జయప్రదం చేయండి

## అధ్యక్షులు సింహాద్రి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్వ ర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి యోగాసనా పోటీలు సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం రోజున స్థానిక భోధి యోగ అండ్ ఫిట్నెస్ సెంటర్, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం.4,ఎన్ జి కళాశాల వెనుక లో ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు జరుగుతా యని అధ్యక్షులు కోట సింహాద్రి, జనరల్ సెక్రటరీ రాయనబోయిన శ్రీను తెలి పారు. పోటీలో పాల్గొనే వారు 918204 6383, 8886465858 ఫోన్ నెంబర్లను సంప్రదించవలెనని సూచించారు. ఈ అవకాశాన్ని యోగ సాధకులు అందరూ సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో జిల్లాకి పేరు ప్రఖ్యాతలు తోసుకురావాలని కోరుతున్నాము.

# మద్యం మత్తులో భవిష్యత్ అంధకారం

## - కొత్తూరు సిఐ వాడపల్లి నర్సింహారావు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : యువత మద్యం మత్తులో పడి బంగారు జీవితాన్ని చిత్తు చేసుకోవొద్దని మండలంలోని భక్తాలపురం గ్రామానికి చెందిన కొత్తూరు సిఐ వాడపల్లి నర్సింహారావు అన్నారు. భక్తాలపురం చైతన్య వేదిక ఆధ్వర్యంలో గురువారం రాత్రి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన "మధ్యపానీయాలు యువత పై ప్రభావం" అనే అంశంపై నిర్వహించిన చర్చాగోష్టి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక సైబర్ నేరాలు తెలంగాణా రాష్ట్రంలో జరుగుతున్నాయని, మద్యం మత్తులో యువత బెట్టింగ్ లాంటి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అయన తెలిపారు. తెలంగాణాకు ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, బెంగాల్ నుండి యువకులు ఉపాధి కొరకు వచ్చి కష్టపడి సంపాధిం చుకుంటుంటే మన రాష్ట్ర యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడి తల్లీదండ్రు లకు భారంగా మారుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. రోజుకు రూ.ఆరు కోట్ల సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్తచట్టాల ప్రకారం బెయిల్ వచ్చే పరిస్థితి లేదన్నారు. యువత తప్పుడు పద్ధతులు మానుకొని ఏదో ఒక రంగాన్ని ఎంచుకొని కష్టపడి కుటుంబానికి అండగా ఉండాలన్నారు. గంజాయి వ్యాపారం చేస్తూ, ఈజి మణి లాంటి ఆలోచనలకు దిగుతున్నారని, చట్టానికి దొరక కుండా తప్పించుకొనే పరిస్థితి లేదన్నారు. చదువుకునే వయస్సులో చదువు మీదనే దృష్టి పెట్టీ ఉద్యోగాలు సాధించు కొవొచ్చునన్నారు. సూర్యాపేట పట్టణ ఐఎంఎ మాజి కార్యదర్శి డాక్టర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ పేద వర్గాల నుంచి వచ్చిన మెరిట్ విద్యార్థులకు, ఉద్యోగార్థులకు చైతన్య వేదిక ద్వారా అన్నీ రకాల సహకా రాన్ని అందించేందుకు సూర్యపేట పట్టణంలోని సుప్రజా హాస్పిటల్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందన్నారు. వెటర్నరీ డాక్టరు యర్రంశెట్టి కిరణ్ కుమార్ మాట్లాడు తూ చెడు వ్యసనాలకు అలవాటు పడి బ్రతుకు మీద విరక్తితో ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలకు తీరని బాధలకు గురి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎంపీటీసీ చింతం వెంకటేశ్వర్లు, చైతన్య వేదిక సభ్యులు జుట్టుకోండ గణేష్ మాట్లాడుతూ గ్రామంలోని యువకులు మద్యం మత్తుకు బానిసలు కాకుండ నెలకొ కసారి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు. ఈ సంద ర్భంగా కొవ్వొత్తులు వెలిగించి మద్యం వద్దు- చదువే ముద్దు, చెడు వ్యసనాలు- కుటుంబాలకు భారాలు, ఆత్మహత్యలు వద్దు-కుటుంబాలను బజారు పాలు చెయ్యి వద్దని నినాదలతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రజా నాట్యమండలి కళాకారులు ఆధ్వర్యంలో పాటలు పాడి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బుస్సా రామయ్య, నెమ్మాది అడివయ్య, వీరయ్య, నావేవల్లి రాజేందర్, బాధే వీరేష్, మురళీ, మచ్చ సైదులు, జ్యోతిబస్, సతీష్, నెమ్మాది ప్రజా నాట్య మండలి కళాకారులు యాతకుల ప్రవీణ్, సిరపంగి సోమన్న, నెమ్మాది వీరబాబు, యాకూబ్ పాల్గొన్నారు.

# ఓటర్ల సవరణ పై అవగాహన



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఓటర్ లిస్టు వార్డుల సవరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో వేణుమాధవ్ మాట్లాడుతూ గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా సెప్టెంబర్ 6 డ్రాప్ ఓటర్ లిస్ట్ తయారుచేసి వార్డుల క్రమంలో విభజన చేసి ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని బిఎల్ఓలకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఓటర్ నమోదులో తప్పులు లేకుండా చూడాలని, నూతనంగా ఓటరుగా నమోదు చేసుకున్న వారి పేర్లు గతంలో వారి కుటుంబ సభ్యుల స్థానంలో వార్డులో ఉండే విధంగా చూసుకోవాలని ఆయన అన్నారు. పెరిగిన ఓటర్లను గతంలో ఉన్న వార్డులలో సవరణ చేయాలని ఓటర్ లిస్టు ఆన్లైన్లో పొందు పరచే క్రమంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసి ల్దార్ ధరావతు లాలునాయక్, ఎంపిడిఓ జంజనాల వెంకటేశ్వర్లు, ఎంపీఓ దాసరి సంజీవ్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న టీచర్‌కు సన్మానం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండలంలోని ఎల్లప్పకుంట తండ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేసి ఇటీవల బదిలీపై దూపహడ్ కు వెళ్ళిన పాపని వాణికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యాల వినోద్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల విద్యాధికారి నకిరేకంటి రవి పాల్గొని మాట్లాడుతూ వాణి అంకితభావంతో చక్కటి విద్యాబోధన చేసి, విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి తోడ్పడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధరావత్ వస్రాంనాయక్, పిఆర్టియు మండల ప్రధానకార్యదర్శి నల్ల శ్రీనివాసులు, ఇతర ప్రధానోపాధ్యాయులు గోపతి రామారావు, ఉపాధ్యాయులు సంద సైదిరెడ్డి, జాకబ్ రాజ్ కుమార్, ఉపాధ్యాయినీలు, మేడారపు శైలజ, ముత్తినేని స్నేహలత, మహేశ్వరీ, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ రమేష్, అంగన్వాడీ గుగులోత్ బుజ్జి, శంకర్, నీలమ్మ, స్వాతి, ఇనూష, తదితరులు పాల్గొన్నారు.

# మెగా హెల్త్ శిభిరం

శాలిగౌరారం మండల కేంద్రంలోని మార్కెట్‌లో హైదరాబాద్‌లోని నక్షత్ర హాస్పిటల్ వారు మెగా హెల్త్ శిభిరాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి రోగులు రావడంతో నిర్వాహకులు ఉచితంగా అనేక వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం రితిక మెడికల్ హాల్‌ను శాలిగౌరారంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నక్షత్ర హాస్పిటల్ ఆర్థోపెడిక్ డాక్టర్ దుస్సా వంశీ చంద్ర రాజు, ఎండీ నితిన్ ప్రసాద్, కనక రాజు భవ్య, నిర్వాహకులు అంతటి సతీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వడ్లకొండ బిక్షం గౌడ్, రంగు వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మండలస్థాయి క్రీడలను ప్రారంభించిన ఎస్ఐ రవీందర్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో శుక్ర, శనివారాల్లో రెండు రోజులపాటు జరగనున్న మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను ఎస్సై పెరిక రవీందర్ ప్రారంభించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కెజిబివి, మోడల్, గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్న ఈ క్రీడోత్సవాలలో బాలుర, బాలికల విభాగంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడలలో పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని మండల విద్యాధికారి రవి తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యాన్నీ, చదువులపై ఏకాగ్రతను, విశిత పరిశీలనా శక్తిని పెంపొందించ డంలో పాటు విద్యార్థులను చక్కని క్రమశిక్షణ, బాధ్యతగల ఉత్తమ భావి భారత పౌరులుగా తొల్చి దిద్దుతాయని అన్నారు. వివిధ ప్రభుత్వ విద్యాలయాలో, ఉద్యోగా లలో క్రీడాకారులకు రిజర్వేషన్లు కూడా కల్పించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి వస్రాంనాయక్, కోకన్వీనర్లు మల్లారెడ్డి, ప్రభాకర్, ఫిజికల్ డైరెక్టర్లు రవికుమార్, సునిత, ప్రమీల వివిధ కమిటీల బాధ్యులుగా హైస్కూలు ఉపాధ్యాయ బృందము రఫియా, రాములు, వెంకటేశ్వర్లు, భిక్షం, మహబూబ్ ఆలి, పవిత్ర, పద్మ, రాజ్యలక్ష్మి, విజయకుమారి, నాగమణి, శ్రీధర్, హన్మంతు, ఆనందభాషర్, మనోహార్ కృష్ణయ్య, ఆయా పాఠశాలలనుండి విద్యార్థుల కేర్ టేకర్ ఉపాధ్యాయులు వీరేంద్ర, మంజూర్, వహీద్, జనార్ధనాచారి, సుదర్శన్, నాగు, సాగర్ తదితరులు ఉన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఓటరు జాబితా మెర్జింగ్, మ్యాపింగ్‌లపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ అర్డీఓలతో సమన్వయం చేసుకొని సెప్టెంబర్ ఒకటి నాటికి టి.పోల్ పోర్టల్‌లో మెర్జింగ్, మ్యాపింగ్ పూర్తి చేయాలని సెప్టెంబర్ మూడవ తేది నాటికి మ్యానువల్ పరిశీలన సైతం పూర్తి చేయాలని చెప్పారు. మున్సిపల్ కమీషన్లు, ఎంపిడివోలు వైరల్ ఫీవర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మున్సిపాలిటీలలో గడ్డి మొక్కలు తొలగించే యంత్రాలు, ఫాగింగ్ మిషన్లను తప్పనిసరిగా కొనుగోలు చేయాలని, గ్రామంలో ఎక్కడ పిచ్చి మొక్కలు కనిపించ రాదని దోమల నివారణకై ఫాగింగ్ విస్తృతంగా నిర్వహించాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జెడ్పి సీఈవో ప్రేమ్‌కరణ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయితో పాటు ఆర్డీవోలు మున్సిపల్ కమీషనర్లు ఎంపిడివోలు ఎంపీలు ఇరిగేషన్ ఏఈలు తదితరులు హాజరయ్యారు.

# ఆదర్శ పాఠశాలలో ఎస్జీఎఫ్-68 క్రీడలు ప్రారంభం



నేరేగడుగొమ్ము మేజర్ న్యూస్ః నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని మో డల్ స్కూల్లో స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా-68 క్రీడలు ప్రారంభమ య్యాయి. ఈ క్రీడల్లో మండల స్థాయిలోని ప్రతి భ చూపిన విద్యార్థులను డివిజన్ స్థాయికి పంపబడతాయి. ఈ కార్యక్రమం పాఠ శాల ప్రిన్సిపాల్ సుజాత అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా డిండి సీఐ సురేష్ హాజ రయ్యారు. అతిథులుగా మండల పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీని వాస్, సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి, పెద్దమునిగల్ జెడ్పిహెచ్ఎస్ పిడి వెంక టేశ్వర్లు, వివిధ పాఠశాలల పీడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీఐ సురేష్ మాట్లాడుతూ నేటి కాలంలో క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఓటములు సహజంగా తీసుకోవాలన్నారు.

### తెలంగాణ ఉద్యమ నేత బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

# డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు, సమైక్య రాష్ట్రంలో పీడీ కేసులు పెట్టిన ఉద్యమ పంథా వీడని నేత డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ 64 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, గడ్డి అన్నారం మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వీరామళ్ళ రామనర్సింహ్మా గౌడ్, డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, ప్రజాసేవలో మరింత చురుగ్గా పాల్గొనే అవకాశం ప్రసాదించాలని, వీరామళ్ళ రామనర్సింహ్మా గౌడ్ అన్నారు. రామన్నపేట పట్టణంలోని ప్రాధమిక పాఠశాలలో తెలంగాణ ఉద్యమ నేత, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు సందర్భంగా, తెలంగాణ ఉద్యమ నేత బి ఆర్ ఎస్ నాయకులు ఎస్ కే చాంద్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేశారు. ఈకార్యక్రమంలో ఎం సైదులు,డి, నరసింహ,సురేఖా, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో మహిళలు రాజకీయశక్తిగా ఎదగాలి




రామన్నపేట, మేజర్‌న్యూస్ : భారతదేశంలో మహిళలు రాజకీయ శక్తిగా ఎదగాలని, మహిళా కాంగ్రెస్ నాయకురాలు తాజా మాజీ రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, రాంపల్లి దాయార గ్రామంలోని బాలవికాస్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంప్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లాపరిషత్ మాజీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి రామన్నపేట పట్టణ గ్రామపంచాయతి మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్‌లు పాల్గొన్నారు. వీరికి స్వాగతం పలుకుతూ బొకేలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఈ బూట్ క్యాంప్‌ను ఉద్దేశించి రామన్నపేట తాజా మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాల అభివృద్ధి మహిళల పైనే ఆధారపడి ఉందని అన్నారు. మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళేందుకు కాంగ్రెస్ పార్టీ ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంపును ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఆమె అన్నారు. మహిళలు క్రీడా, విద్య, వ్యాపార రంగాల్లో ముందుకు సాగుతున్నారని అదేవిధంగా రాజకీయాల్లో రాణించి తమ మార్క్ రాజకీయాలను చూపాలని.కుటుంబం అభివృద్ధి చెందాలన్నా, కుటుంబ సభ్యుల జీవన విధానం ఒక నాణ్యమైనదిగా కొనసాగాలన్న మహిళలే కీలకమని, మహిళలలోనే వైవిధ్యమైన నాయకత్వ లక్షణాలు ఉంటాయి కాబట్టి నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకెళ్లాలని, గోదాసు శిరీష పృథ్వీ రాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా ఫెలోషిప్ నాయకురాలు డాక్టర్ సల్ల సౌజన్య, యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ ఒంగోలు వెంకన్న, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగను పట్టుకున్న పోలీసులు

నకిరేకల్ మేజర్ న్యూస్ః నల్గొండ జిల్లా కట్టంగూరు మండలంలో అంతరాష్ట్ర దొంగ నాగ దుర్గ ప్రసాద్‌ను శుక్రవారం నాడు కట్టంగూరు పోలీసులు పట్టుకున్నారు. సీఐ కొండల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరుకు చెందిన నాగ దుర్గ ప్రసాద్ కట్టంగూరు మీదుగా వెళ్తున్నప్పుడు పట్టుకోగా అతని దగ్గర 12 లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అవి 300 గ్రాముల గంజాయి, 15 తులాల బంగారం, 30 వేల రూపాయలు, ఒక ఫోను, డ్యూక్ బైక్ స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ 12 లక్షలు చేస్తుందని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# పారుపల్లిలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట భూమిపూజ

### అంబేద్కర్ బాటలో పయనించాలి

### జూకంటి ప్రవీణ్ కుమార్, మోత్కుపల్లి ప్రవీణ్



రాజాపేట మేజర్ న్యూస్ః భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహభూమి పూజ కార్యక్రమాన్ని జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో పారుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి దళిత, బహుజన సంఘాల నేతలు మోత్కుపల్లి ప్రవీణ్, జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఇచ్చిన ఓటును ఆయుధంగా మలచుకొని రాజ్యాధికారానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్‌కుమార్, ఉపాధ్యక్షులు భూపతి మహేష్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవీందర్, కార్యదర్శి భూపతి బాలకృష్ణ, కోశాధికారి భూపతి వెంకటేష్, తాళ్లపల్లి బాలరాజ్, సభ్యులు చిన్న బాబురావు, భూపతి సుధాకర్, భూపతి బాలరాజ్, భూపతి పరమేష్, గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాములును పరమార్శించిన శ్రీనివాస్ గౌడ్



శాలిగౌరారం మేజర్ న్యూస్ః మండలంలోని ఎన్.జి కొత్తపల్లి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకుడు సిరిపంగ రాములు అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న పవన్‌సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి పరమార్శించారు. ఈ సందర్బంగా రాములు ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవ్దని అండగా తాము ఉంటామని తెలిపారు. మందుల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బాకీ వెంకటయ్య, చౌవుగోని శంకర్, బోడ అరుణ్, మాచర్ల ప్రతాప్, ఓగోటి శంకర్, ఓగోటి నర్సయ్య, సిరిపంగి రామస్వామి, సిరిపంగి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతులకు వేయి కోట్లు కేటాయించాలి

### – మందుల రవి



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంచార జాతులకు ఒక వేయి కోట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా మాటలాడుతు రానున్న స్దానిక ఎన్నికలలో సంచార జాతులకు ఎలాంటి రుసుము లేకుండ గ్రామ పంచాయితి ఎన్నికలలో పోటి చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. సంచార జాతులకు రాజకీయ రిజర్వేషన్లలో 2 శాతం కల్పించాలని అన్నారు. ఎంబీసీలకు ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్న ఎన్నికల హామీలలో భాగంగా నేటికి ఏ ఒక్కటి కూడ అమలు చేయలేదు అని విమర్శించినారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన తమ జీవితాలను మార్చే ప్రభుత్వాలు రావడం లేదు అని అన్నారు.అందుకు ప్రతి సంచార బిడ్డ తమ హక్కుల సాధన కోసం ఉద్యమాలను చేయాల్సిన అవసరం అసన్నమైనదని తెల్పారు.ప్రతి జిల్లాలో సంచార భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.ఈనెల 31వ తేదిన జరుగు సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# కోలాట కళాకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### – చెక్క వెంకటేశ్వర్లు



ఆత్మకూర్(ఎం) మేజర్‌న్యూస్ఃకోలాట కళాకారుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లా ప్రదాన కార్యదర్శి చ్కె వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఇటివలల హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో కోలాట కళాకారులకు అందజేసిన ప్రశంసా పత్రాలను శుక్రవారం మండల కేంద్రంలో కళాకారులకు అందించి మాటలాడుతు వీరికి దేవాలయాలలో అవకాశం ఇవ్వాలని కోరారు.జిల్లాలోని ప్రముక పుణ్యక్షేత్రమైన యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో వీరికి ప్రాధాన్యత కల్పించాలని కోరారు.అదేవిదంగా వీరికి ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలని కోరారు.కోలాట మహిళలకు వడ్డీలేని రుణాలను అందివాలని అన్నారు.మండలంలోని కళాకారులకు వ్యవసాయ భూమి,ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.వృద్దాప్యంలో ఉన్న కళాకారులకు 1500 నుండి 3వేలకు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమము దుప్పెలి సరిత అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమములో రేణుక, వీరమని, రాజమణి,లక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

# “స్కిల్ ఇండియా”సహకారంతో విద్యార్దులకు అవగాహన

### – చిక్క ప్రభాకర్ గౌడ్

భువనగిరి మేజర్‌న్యూస్ఃచిన్న పరిశ్రమలే దేశానికి వెన్నముక అని భువనగిరి పట్టణంలోని నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ తెల్పారు.శుక్రవారం భువనగిరి పట్టణంలోని నవభారత్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం “స్కిల్ ఇండియా”సహకారంతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ పాల్గోన్ని మాటలాడుతు కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో 2021 నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 30వ తేదిన జాతీయ చిన్న పరిశ్రమల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెల్పారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నతర పరిశ్రమలను ప్రోత్సహించడం,ఆర్దిక సహయం అందించడం ద్వార నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంతో దేశం ఆర్దికంగా అగ్ర భాగాన నిలబెట్టవచ్చునని తెల్పారు.కేంద్ర ప్రభుత్వం సఫల్ శిక్షాణ కార్యక్రమములో భాగంగా సినియర్ రీసోర్స్ పర్సన్ శివరాజ్ మాటలాడుతు కొన్ని దశాబ్దాల క్రితం ఇన్ఫోసిస్,రిలయన్స్ సంస్దలు కూడ చిన్న పరిశ్రమలు గానే ప్రారంబమైనాయని తెల్పారు.నేడు ప్రపంచంలోనే టాప్ టెన్‌లో నిలిచినాయని తెల్పారు.విద్యార్దులు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు పరిశ్రమల స్దాపనలో,స్వయం ఉపాధి అవకాశాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమములో నవభారత్ కళాశాల అధ్యాపకులు పూల్‌చంధ్,సంతోష్ కుమార్,రీసోర్స్ పర్సన్లు వగ్గు క్రిస్టోఫర్,కొడారి వెంకటేశ్,మాటూరి దశరధ,మహిపాల్ పాల్గోన్నారు.

# రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

## – తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ




మోత్కూర్, మేజర్‌న్యూస్ః యాదాద్రిభువనగిరి జిల్లాలోని అన్ని మారుమూల గ్రామాలలో రెడ్‌క్రాస్ సంస్థ మొబైల్ వ్యాన్ ద్వార వృద్దులకు అందిస్తున్న సేవలను చూసి అభినందించారు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ కార్యలయంలో జరిగిన సమావేశం అనంతరం అక్కడే ఉన్న మొబైల్ వ్యాన్‌ను ఎక్కి గవర్నర్ పరిశీలించారు.రెడ్‌క్రాస్ మొబైల్ వ్యాన్ ద్వార గ్రామాలలోని వృద్దులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.అదేవిదంగా రెడ్‌క్రాస్ సంస్ద రక్తదాన కార్యక్రమాలతో పాటు వృద్దులకు చేస్తున్న వైద్య సేవలను మరియు ఇతరాత్ర సేవలను కొనియాడినారు.ఈ కార్యక్రమములో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డా॥లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ,డివిజన్ చైర్మన్ సద్ది వెంకట్‌రెడ్డి గవర్నర్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో పలువురు సభ్యులు పాల్గోన్నారు.

# బుద్ధవనం సందర్శనకు థాయిలాండ్ బౌద్ధ భిక్షువుల ఆసక్తి

## – ఆహ్వానించిన బుద్ధవనం అధికారి శివనాగిరెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లోని వాట్ త్రెమిట్‌లో ఉన్న ఫ్ర బుద్ధ మహా సువర్ణ ప్రతిమాకర బౌద్ధాలయ భిక్షులను, బుద్ధవనం బుద్ధిష్ట్ ఎక్స్పర్ట్ కన్సల్టెంట్, సీఈఓ, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, డా.ఈమని శివనాగిరెడ్డి ఆహ్వానించారు. స్థానిక మహారాణి సిరికిటి నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో జరుగుతున్న పసిఫిక్ ఆసియా ట్రావెల్ ఏజెన్సీ (పాటా) 50వ సమావేశానికి ఆయన తెలంగాణ పర్యా టకశాఖ ప్రతినిధిగా హాజరయ్యారు. పాటా సమావేశ ప్రదర్శనశాలలో తెలంగాణ పర్యాటక శాఖ, పర్యాటక అభివృద్ధి సంస్థ వెల్కమ్ టు బుద్ధవనం పేరిట ఏర్పాటు చేసిన స్టాల్ ను తెలంగాణ పర్యాటక శాఖా మాత్యులు జూపల్లి కృష్ణారావు ప్రారంభించారని, తెలంగాణ స్టాల్ ను ఇప్పటివరకు 800 మంది అంతర్జాతీయ పర్యాటక సంస్థల ప్రతినిధులు సందర్శించారని, వారికి తెలంగాణ పర్యాటక కేంద్రాలతో పాటు, నాగార్జునసాగర్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేకతలను శివనాగిరెడ్డి వివరించారు. సదస్సులో భాగంగా స్థానిక బౌద్ధాలయాలను సందర్శించిన ఆయన, గోల్డెన్ బుద్ధ ఆలయంలోని బౌద్ధ భిక్షులకు కలిసి ఆచార్య నాగార్జునుడు నడియాడిన ప్రదేశంలో నిర్మించిన బుద్ధవనం బ్రోచర్‌ను వారికందించి, సందర్శించవలసిందిగా ఆహ్వానించారు. గోల్డెన్ బుద్ధ ఆలయ వాస్తు, శిల్పానికి మంత్రముగ్ధుడైన శివనాగిరెడ్డి మాట్లాడుతూ క్రీ.శ 13వ శతాబ్దిలో సుఖతోయ్ రాజులు నిర్మించిన ఈ బంగారు బుద్ధుని విగ్రహం భారతీయ ప్రతిమా లక్షణాలతో అలరారుతుందని అన్నారు. క్రీ.శ.1403లో బ్యాంకాక్ ప్రాంతానికి ఈ విగ్రహం తరలించబడిందనీ, బర్మా దేశీయుల దాడి నుంచి కాపాడుకోవడానికి స్థానిక ఆయుత్థాయ రాజవంశీయులు ఈ బంగారు విగ్రహంపై సున్నపును పూసి, ఆయుత్థాయ బౌద్ధారామ శిథిలాల్లో దాచి పెట్టారన్నారు. క్రి.శ. 1891లో మొదటి రామునిగా బిరుదాంకితుడైన బుద్ధ యోధ చూలలోకే అనే సియాం రాజు, బ్యాంకాక్ నగరానికి తరలించగా, ఆ విగ్రహాన్ని మూడో రాముడు ఆసియాటిక్ ప్రాంతానికీ, 1935లో తర్వాతి పాలకులు ప్రస్తుత ఆలయ ప్రాంగణానికి తరలించి, సున్నపు గారను తొలగించి, మళ్లీ బంగారు ప్రతిమను, నగిసషీగావించారని చెప్పారు. బంగారు బుద్ధ ఆలయ సందర్శనలో తెలంగాణ పర్యాటక శాఖ ప్రతినిధులు మహేష్, ఎస్ఈ సరిత, ప్రభాకర్ పాల్గొన్నట్టు శివనాగిరెడ్డి తెలిపారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన ఎస్పీ

నల్గొండ జిల్లా బ్యూరో




పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్స్ బసవయ్య, రంజిత్ సింగ్, పాలన విభాగంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ అలీ,లను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పీ ఘనంగా సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించి పూర్తి ఆరోగ్యంతో నేడు పదవి విరమణ పొందడం అభినందనీయమన్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని తెలిపారు. పదవి విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐలుగా, ఒక కానిస్టేబుల్‌కి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి శుక్రవారం పోలీస్ కార్యాలయంలో జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు హెడ్‌కానిస్టే బుళ్లు గోపమ్మ, ఉమారాణిలకు ఏఎస్సైలుగా పదోన్నతి, కానిస్టేబుల్ సురేష్‌కి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా ఎస్పీ స్టార్, పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పనిచేసి ప్రజల యొక్క మన్ననలు పొందే విధంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాముల నాయక్, ఎస్బీడిఎస్పీ రమేష్, ఏవో శ్రీనివాస్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అస్వస్థతపై విచారణ

## మండల విద్యాధికారి ఎం.నాగయ్య




శాలిగౌరారం మేజర్ న్యూస్ః మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో కొంతమంది విద్యార్థులు అస్వస్తతకు గురైన సంఘటనపై శుక్రవారం మండల విద్యాధికారి ఎం. నాగయ్య విచారణ చేపట్టారు. ఆయన విద్యార్థులను విచారించారు. మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకు అస్వస్థత అనేది పాఠశాలలో తిన్న ఆహారం వల్ల కాదని సీజనల్‌గా వాతావరణంలో మార్పులు వల్ల అనారోగ్యానికి గురైనట్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టి నిర్ధారణకు రావడం జరిగిందని అన్నారు. ఆహారం లోపంతో అయితే ఎక్కువ మందికి ఇబ్బంది కలుగుతుందని ఎవరికి కూడా ఒకేసారి ఒక సమస్యతో అనారోగ్యం ఇబ్బంది కలగలేదని తెలిపారు. ఈ రోజు కూడా ఆరోగ్య సిబ్బంది వచ్చి విద్యార్థులకు ర క్తం పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు జలుబు, దగ్గుతో బాధపడుతున్నట్లు తెలిపారు. ఒకే గదిలో వేరువేరుగా ఉంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు ఏఎన్ఎం పర్యవేక్షణ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు వేడి వేడి పదార్ధాలను మాత్రమే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రంలో ఎస్ఓ నాగలక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించాలి

## వైద్యాధికారి డాక్టర్ దీపక్



మర్రిగూడ మేజర్ న్యూస్ః చిన్నారులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ దీపక్ తెలిపారు. ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పౌష్టికాహార లోప చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పిల్లల తల్లులకు పౌష్టికాహార లోపం వల్ల వచ్చే అనారోగ్యాలు, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారం గురించి తల్లిందండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దీపక్, డా. అరుణతార డా శాలిని, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యశోద, శ్రీలత, అంగన్వాడీ రమాదేవి, లక్ష్మి విమలాదేవి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదం అంచున విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

## పట్టించుకోని విద్యుత్‌శాఖ అధికారులు

## ప్రజల ప్రాణాలకు ముప్పు



మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్, కలలవాడాచ కనకదుర్గమ్మ టెంపుల్ మూడు రోడ్లకు పోయే దారిల మధ్య రక్షణ గోడ టేని ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉన్నాయి. ఈ దారి నుంచి నేరుగా గాంధీనగర్ కలల వాడ గాంధీ నగర్‌లోని కనకదుర్గమ్మ టెంపుల్‌కు చాలామంది ప్రజలు, స్కూల్‌కి పోయే విద్యార్థులు చాలామంది వెళుతుంటారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌కి దగ్గరగా సీసీ రోడ్డు నిర్మాణం ఉండడం వల్ల ప్రజలు ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరగా కొంతమంది ప్రజలు వెళుతుంటారు. ఏదైన అనుకోని సంఘటన జరిగితే పరిస్థితి ఏంటి అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్లకి రక్షణ గోడ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా సబ్ జూనియర్

# ఖో ఖో బాలబాలికల జట్ల ఎంపికకు ఆహ్వానం

మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః ఉమ్మడి నల్గొండ జిల్లా సబ్ జూనియర్ ఖో ఖో బాలబాలికల జట్ల ఎంపికను తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల దామరచర్ల నందు ఆదివారం నాడు ఎంపిక చేస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి తెలియజేశారు. ఈ ఎంపికి పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు 3-10-2010 తర్వాత జన్మించిన వారై ఉండవలెను. క్రీడాకారుల ఇండెక్స్, వయస్సు+ ఎత్తు+బరువు= 215 పాయింట్లు మించి ఉండరాదు. జిల్లాలో ఆసక్తి కలిగిన క్రీడాకారులను జిల్లా ఖోఖో సంఘం బాధ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఖో ఖో కోచ్‌లు ఎంపికలో పాల్గొనగలరని తెలియజేయనైనది. పాల్గొను క్రీడాకారులు వయసు ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఒరిజినల్ జీరాక్స్ కాపీలతో హాజరు కాగలరని తెలిపారు. ధృవపత్రములు లేని వారిని ఎంపిక పోటీల్లో పాల్గొననివ్వరు. ఆసక్తి కలిగిన వారు 1-9-2024 ఆదివారం నాడు ఉదయం 9ః00 గంటల వరకు రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఈ ఎంపికలో ఎంపికైన క్రీడాకారులు 13,14,15 తేదిలలో ఖమ్మ జిల్లా కల్లూరులో జరుగుతున్న 34వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు, 9866368843, 6300085314, 9912754498.

# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉత్సవాలలో భాగంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వేదమంత్రోచ్చారణతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు కట్కూరి పాండు గౌడ్, గౌరవ అధ్యక్షులు కొయ్యడ నరసింహ గౌడ్, గునిగంటి మల్లేష్ గౌడ్, తండ వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు డబ్బికార్ సాహెప్, భోగ చంద్రశేఖర్, మంగళపల్లి రాజా రమేష్ ,ప్రధాన కార్యదర్శి బొడిగె లింగం గౌడ్, కోశాధికారి మాటూరి రామకృష్ణ ముదిరాజ్, సహాయ కార్యదర్శిలు బొడిగె బాబు, శెట్టి శ్రీనివాస్, కీర్తి భాస్కర్, వంగూరి పాండు, సభ్యులు కొయ్యడ చంద్రయ్య, మక్తాల పోచయ్య, చెరుకు అంజయ్య, వంగూరి పెంటయ్య, చేరాల చిన నరసింహ, రేపాక జగన్, తండ నాగేష్, దొడ్డమోని ప్రభాకర్, రామిడి జంగారెడ్డి, తండ రమేష్, తండ కిషన్, తండ నరసింహ, కొయ్యడ శ్రీనివాస్, కటుకూరి నరహరి, ముప్పిడి శ్రీనివాస్, గునిగంటి వెంకటేష్, బిజిలి కుమార్, చింతల ఓం ప్రకాష్, బింగి పాండు, కుక్క కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ జాయింట్ మండల లెవెల్ బ్యాంకర్ కమిటీ సమావేశం




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శుక్రవారం యాదగిరి గుట్ట ఎంపిడిఓ కార్యాలయంలో ఆలేరు బ్లాక్ జాయింట్ మండల లెవెల్ బ్యాంకర్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. లీడ్ బ్యాంక్ యాదాద్రి భువనగిరి మేనేజర్ శివరామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాబార్డ్ డిడిఎం వినయ్ కుమార్, డివిఏహెచ్ఓ జెడి కృష్ణ, ఎస్సీ కార్పొరేషన్ ఇడి శ్యాంసుందర్, యాదగిరి గుట్ట ఎంపిడిఓ నవీన్ కుమార్, అడిషనల్ డిఆర్‌డిఏ శ్రీనివాస్, ఏడిఏ శాంతి నిర్మల పాల్గొన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ రామ కృష్ణ, మాట్లాడుతూ పంట ఋణ మాఫీకి సంబంధించిన గాని ప్రజా ప్రయోగ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రయోజనాలను అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో అందించే ప్రయత్నం చేయాలని సూచించారు. డివిఏహెచ్ఓ జెడి కృష్ణ, అడిషనల్ డిఆర్‌డిఓ శ్రీనివాస్, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అంశాలను వివరించడం జరిగింది. ఆలేరు బ్లాక్‌కి సంబంధించిన అన్ని బ్యాంకర్లు, అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో భాగంగా మొక్కలు పంపిణీ



మోత్కూర్ మేజర్‌న్యూస్ : మున్సిపాల్ కూంద్రంలోని 1వ, 2వ వార్డులలో వనమహోత్సవంలో భాగంగా మున్సిపాల్ చైర్మన్ గుర్రం రవిత లక్ష్మీ నర్సిరెడ్డి శుక్రవారం మొక్కలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమములో మున్సిపాల్ కమీషనర్ సి.శ్రీకాంత్, 1వ వార్డు కౌన్సిలర్ పురుగుల వెంకన్న, కారుపోతుల శిరీష, శ్రీను, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# యాదాద్రిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత 'సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఆలయ అర్చకులు, అధికారులు నిర్వహించారు. కొండ క్రింద సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఏర్పాటు చేశారు..ప్రత్యేక పూజలు చేసి వ్రత పూజను ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, ఈవో భాస్కర్ రావు ప్రారంభించారు.దాదాపు 200 మహిళ భక్తులు పాల్గొని వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 29,99,608.

# రేషన్ కార్డు లేక, రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ ప్రక్రియ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోపాల్ రేషన్ కార్డ్ లేక రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ ప్రక్రియను యాదగిరిగుట్ట మండల పరిధి చిన్నకందుకూర్ గ్రామంలో పరిశీలించారు. మండల వ్యవయాధికారిణి సుధారాణి మండలంలోని రేషన్ కార్డు లేక రుణమాఫి కాని రైతు కుటుంబాల నిర్ధారణ శుక్రవారం నాడు చిన్నకందుకూరు గ్రామంలో నమోదు చేశారు. రేషన్ కార్డు లేక రుణమాఫీ కానీ రైతుల ఇంటింటికీ వెళుతూ ప్రత్యేక యాప్‌లో రైతుల వివరాలు నమోదు చేస్తూ వారి కుటుంబ సభ్యులతో సెల్ఫీ ఫోటో దిగి యాప్‌లో అప్ లోడ్ చేశారు.అలాగే వారి నుండి కుటుంబ దృవీకరణ పత్రం కూడా తీసుకొని యాప్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మాట్లాడుతు కుటుంబ నిర్ధారణ ప్రక్రియను రైతులకు ఇబ్బంది కలగకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుధారాణి, ఏఇఓ మౌన్య రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# నీటి పారుదల శాఖ సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే



నకిరేకల్ మేజర్ న్యూస్ః భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనులపై సమీక్ష సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవిన్యూశాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో ఎమ్మెల్యే వీరేశం, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి, అయిటిపాముల లిఫ్ట్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు.

# సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ, విద్యారంగ పరిరక్షణకై ఎస్‌ఎఫ్ఐ పోరుయాత్ర

## సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు జరిగే మోటర్ సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

### ఎస్‌ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్



దామరచర్ల మేజర్ న్యూస్ః ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో కొండ్రపోల్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ హాస్టల్లో సంరక్షణ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ పోరుయాత్ర కరపత్రం విడుదల చేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో కస్తుర్బా పాఠశాల, గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరుయాత్ర నిర్వహి స్తుందన్నారు. ఈ పోరు యాత్ర సెప్టెంబర్ 2న మునుగోడు నియోజకవర్గంలోని చండూర్‌లో ప్రారంభమై నల్గొండ జిల్లా వ్యాప్తంగా 27 మండలాల్లో యాత్ర కొన సాగుతుందన్నారు. సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ పోరుయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అజయ్, విష్ణు, రాహుల్, గిరిధర్, వంశీ, తరుణ్, అక్షయ్, శిరీష, శ్రీజ, స్రవంతి, ప్రసన్న, నందిని పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి పండుగలో పాల్గొన్న దైద రవీందర్



నకిరేకల్, మేజర్‌న్యూస్ః నల్గొండ జిల్లా కేతపల్లి మండలం బొప్పారం గ్రామానికి చెందిన నకిరేకల్ నియోజకవర్గ మహా న్యూస్ రిపోర్టర్ గుండగోని శేషు గౌడ్ స్వగృహంలో నిర్వహించిన ఎల్లమ్మదేవి పండుగకు శుక్రవారం నాడు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామస్తులతో పాటు నియోజకవర్గ ప్రజలందరికి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

సూర్య



### బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో

# అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేయాలి

### యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ బానోతు ధర్మానాయక్



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లలో అడ్మిషన్లు పెంచేందుకు కోఆర్డినేటర్లు, కౌన్సిలర్లు కృషి చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ బానోతు ధర్మానాయక్ అన్నారు. శుక్రవారం కోదాడ కె ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ను పరిశీలించి ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎన్ ఎ సి ఎ ' గ్రేడ్ సాధించింది అని తెలిపారు. అతి తక్కువ ఫీజుతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం యూనివర్సిటీ కల్పిస్తుంది అన్నారు. చదువు మధ్యలో మానేసిన వారికి రెగ్యులర్ గా కళాశాలకు వెళ్లి చదువుకోలేని వారికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మంచి విద్యా అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. యూనివర్సిటీలో ఇటీవల కొత్త ఉపాధి అవకాశాలు కల్పించే కొత్త కోర్సులను ప్రారంభించినట్లు తెలిపారు. దూరవిద్య ద్వారా చదివిన ఎంతోమంది మంచి గొప్ప ఉద్యోగ అవకాశాలు సాధించారని తెలిపారు, దూరవిద్య ద్వారా పీజీ చేసి సెట్ నెట్ పీహెచ్డీలు సాధించిన విద్యార్థులు ఎంతమంది ఉన్నారన్నారు. కోదాడకు త్వరలో రీజినల్ స్టడీ సెంటర్ ను మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలో అందరూ కృషి చేసి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కోఆర్డినేటర్, కౌన్సిలర్లను కోరారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చందా అప్పారావు, డాక్టర్ ఈ సునీత,కో-ఆర్డినేటర్ జి సైదులు, జాక్తో సురేష్, అధ్యాపకులు నిర్మల కుమారి, ఎస్.ఎం రఫీ, టీ రాజు, సైదులు, వెంకటేశ్వర్ రెడ్డి, బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు




కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్నటువంటి స్టాల్స్ లో వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్, స్నాక్స్ ఐటమ్స్ మీద ఉన్న ఎమ్మార్పీ కంటే ఎక్కువ తీసుకుంటున్న సమాచారం మేరకు జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి సంజయ్ కృష్ణ శుక్రవారం బస్టాండ్‌లోని దుకాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తేలడంతో పలు దుకాణాల్లో నాలుగు కేసులు పెట్టినట్లు తెలిపారు. వినియోగదారులకు ఏ వస్తువు పైన అయినా ఎమ్మార్పీ కంటే ఎక్కువ ఒక్క రూపాయి తీసుకున్న తమ దృష్టికి తీసుకురావాలని వినియోగదారులకు సూచించారు. వినియోగదారులు ఏ వస్తువు కొన్న ఎమ్మార్పీని మరియు తయారీ డేటు ఎక్స్పైరీ డేట్ చూసి తీసుకోవాల్సిందిగా సూచనలు ఇచ్చారు.

# మహా మంచిమాట

కోదాడ, మేజర్‌న్యూస్ : కులం అడ్డుగోడలు - మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. "కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు" అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ "ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని" కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలుపుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలుపుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్ధాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృతిక ముఖచిత్రాన్ని హృద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందదు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని "ప్రతిజ్ఞ" చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. "ఒకే దేశం.. ఒకే భాష" అంటూ బీజేపీ అధ్యక్షుడు, హోం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది.

"హిందీ దివస్" సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని "భారత యూనియన్"గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు "ఒకే దేశం ఒకే భాష" అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము పుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!? అటువంట ప్పుడు భారతదేశం నా మాతృభూమి అని, బహువిధమైన నాదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ఎలా చెప్పుకోగలం..!?

అందుకే అమిత్‌షా ప్రకటన పట్ల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. హిందీయేతర రాష్ట్రాలన్నీ విమర్శలతో విరుచుకుపడుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణాది భగ్గుమంది. ఆయా రాష్ట్రాల ప్రజలూ, భాషా సాంస్కృతిక సంస్థల నిరసనలు మిన్నంటాయి. ఆయా రాష్ట్రాల బీజేపీయేతర ముఖ్యమంత్రులందరూ స్పందించారు, ఖండించారు. కానీ తెలుగు నేలమీద ఆ స్థాయి స్పందనలు లేకపోవడం, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ నోరు మెదపకపోవడం విచారకరం.

రాజ్యాంగంలో పేర్కొన్నట్టు ప్రజలు ప్రధానంగా మాట్లాడే 22 అధికార భాషల్లో హిందీ కూడా ఒకటన్న విషయాన్ని మరుగునపెట్టి.. హిందీ ఒక్కటే జాతీయ భాష అన్న అబద్ధాన్ని నెత్తిన పెట్టుకుని ఊరేగజూస్తున్న పరివారానికి అడ్డుకట్ట వేయకపోతే జరుగబోయేది సాంస్కృతిక విధ్వంసమే. అది చరిత్రనే కాదు, భవిష్యత్తునూ మంటగలుపుతుంది. ఇది అమిత్‌షా బృందానికి తెలియనిదేమీ కాదు. తెలిసీ ఎందుకు చేస్తున్నారంటే.. వారికి కావల్సింది కూడా అదే కాబట్టి. మౌలికంగానే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లది భారతీయ సాంస్కృతిక వైవిధ్యానికీ, చారిత్రక నేపథ్యానికీ, భిన్న జాతుల, మతాల సహజీవన సౌభ్రాతృత్వానికీ విరుద్ధమైన భావజాలం. భారత రాజ్యాంగానికీ, దాని లౌకిక స్ఫూర్తికీ వ్యతిరేకమైన రాజకీయ సిద్ధాంతం. కాబట్టి ఆ సిద్ధాంతాల ప్రాతిపదికనే అవి పాలన సాగిస్తున్నాయి. కానీ వాస్తవమేమిటంటే.. వారు ప్రతిపాదిస్తున్న హిందీ, హిందూ, హిందుత్వాలకు భిన్నమైనదీ, ఉన్నతమైనదీ, విస్తృతమైనదీ ఈ దేశం. "భిన్నత్వంలో ఏకత్వమ"నే భారతదేశ విశిష్టతనూ, ప్రత్యేకతనూ మరిచి, హిందీ మాత్రమే ఈ దేశాన్ని ఏకం చేయగలదనడం ముమ్మాటికీ తప్పుడు అభిప్రాయం. అయినా అధికారం చేతిలో ఉంది కదా అని బలవంతంగా రుద్దితే అది భాషాపరమైన యుద్ధాలకు దారితీసి దేశ సమైక్యతకూ, సమగ్రతకూ ముప్పు తెస్తుందే తప్ప ఐక్యత ఎలా సాధిస్తుంది..!? ఇది ఒకే దేశం, ఒకే జాతి, ఒకే సంస్కృతి, ఒకే ఎన్నిక అనే ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంలోంచి పుట్టుకొచ్చిన కుతంత్రం. ఈ కుతంత్రాలను గ్రహించి ఎండగట్టడం ద్వారా మాత్రమే ఈ దేశ ఐక్యత కాపాడుకోగలం.

భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ "మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు "చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని" హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె "మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు" అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు.

ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## ఏబివిపి రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ




నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, గడిచిన పది సంవత్సరాలు ప్రాథమిక పాఠశాలల నుండి ఉద్యమ కేంద్రం విశ్వవిద్యాలయాల వరకు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తే నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ తీరని అన్యాయం చేసిందిని ఏబివిపి రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి చింతకాయల ఝాన్సీ విమర్శించారు. ఉద్యోగాలు లేక నిరీక్షిస్తున్న నిరుద్యోగులకు నోటిఫికేషన్ల పేరుతో కాలయాపన చేశారే తప్పా ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంలో విఫలమయ్యారని దీంతో నిరుద్యోగులు ఏకమై బీఆర్ఎస్ గద్దెదించి కాంగ్రెస్‌ను గెలిపిస్తే కూడా పంథా మారని పరిస్థితి నెలకొంది. ఇప్పటి కైనా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై నిర్లక్ష్యం విడనాడి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి నల్గొండ విభాగ కన్వీనర్ సుర్వి మణికంట, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ జూపల్లి దీపిక, జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్, నగర కార్యదర్శి శివకృష్ణ పాల్గొన్నారు.

# విద్యుత్ సౌధ ముట్టడిని విజయవంతం చేయాలి



బీబీనగర్,మేజర్,న్యూస్ః విద్యుత్ బీసీ,ఓసి ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో వచ్చే నెల 4వ తేదీన విద్యుత్ సౌధ ముట్టడి,మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏడీఈ ఆర్ కృష్ణయ్య,ఏఈ మనోహర్ రెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలోని పీఆర్జీ ఫంక్షన్ హాలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి విద్యుత్ సౌధ ముట్టడి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓసి,బీసీలకు విద్యుత్ సంస్థలో కల్పించిన పదోన్నతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం 24.10.2019 తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులను వి.పి 4414-2016, 2018లో వి.పి47125-2018,4.2.2019 ప్రకారం జూన్2 2014 నుండి నష్టపోయిన బీసీ,ఓసి ఉద్యోగులకు పదోన్నతులను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యుత్ సంస్థలో అన్ని కేడర్లలో నేరుగా నియమించమడుతున్న ఉగ్యోగులను సీనియార్టీ,మెరిట్ ఆధారంగా సర్వీస్ రెగ్యులేషన్ 26(ఎ) పార్ట్-11 తెలంగాణ రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ రూల్స్33(బి)36(ఐ) హైకోర్డు ఉత్తర్వుల మేరకు ప్రకటించాలని వారు కోరారు. అదేవిధంగా విద్యుత్ సంస్థలో పని చేసిన ఆర్టిజన్ కార్మికులకు ఏపీ రూల్స్ వర్తింపజేసి అర్హత కలిగిన వారందరికి పదోన్నతులు కల్పించాలని అన్నారు. విద్యుత్ సౌధ ముట్టడిలో విద్యుత్ ఉద్యోగులందరు స్వచ్చందగా పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ రూప రెడ్డి,ఓసి,బీసీ నాయకులు నరేష్, ఆర్ బాలనరసింహ,భూపాల్ రెడ్డి,కేశవరెడ్డి, జంగయ్య, రాజరత్నం, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ దరఖాస్తుల ప్రక్రియను అకస్మికక తనిఖీ చేసిన ఏడిఏ ఎల్లయ్య

నడిగూడెం, మేజర్‌న్యూస్ : రుణమాఫీలో భాగంగా మండలంలో రైతు రుణమాఫీ రాని రైతులు కరివిరాల రైతు వేదికలో వ్యవసాయ అధికారులు స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రకియను కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్లయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రుణమాఫీ వర్తించని రైతులు అధైర్య పడవద్దని,రైతుల నుండి సేకరించిన దరఖాస్తులు, పై అధికారులకు రోజువారిగా డేటా పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతు రైతుల నుండి స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్ వ్యవసాయ అధికారి దేవ వరప్రసాద్, ఏఈఓలు రేణుక, ఉప్పయ్య, రైతులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను తీర్చినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు







చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం ప్రశాంతిపురి తండా గ్రామపంచాయతీలోని హరిచంద్ర తండాలో గత 15 రోజులుగా నీళ్లు రావడం లేదు. బిందెలు ఎత్తుకొని గత 15 రోజులుగా పక్క తండా నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నామని రామావత్. సుక్య, గ్రామ ప్రజలు అన్నారు... ఈ విషయం గమనించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే. కిషన్ నాయక్ దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ను ఫోన్ లో సంప్రదించారు...దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం ప్రశాంతపురి తండా గ్రామపంచాయతీ హరిచంద్ర తండాలో మంచి నీటి సమస్య గురించి ఎమ్మెల్యే బాలు నాయక్‌కి వివరించిన 30 నిమిషాలలో స్పందించి దేవరకొండ లోని ఢీ.ఈ.ఆర్డబ్ల్యూఎస్. నగేష్‌ని పంపించి సమస్యను పరిష్కరించడం జరిగింది. పై అధికారులతో మాట్లాడి సాగర్ హైవే పై రోడ్డు తవ్వి పైప్ లైన్ వేయడానికి పర్మిషన్ కోసం మాట్లాడి రెండు మూడు రోజులు పని మొదలు పెడతామని వారు తెలిపారు. ఎమ్మెల్యే బాలునాయక్‌కి ప్రశాంతపురి తండా గ్రామపంచాయతీ హరిచంద్రు తండా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ .కిషన్ నాయక్ తెలిపారు. తండాలో నీళ్లు రావటం లేదని నీటి సమస్య పరిష్కరించాలని ఉద్దేశంతో ఈ పని చేసినట్లు కిషన్ తెలిపారు. త్వరలోనే నీటి సమస్య, కరెంటు సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపినట్టు.కే. కిషన్ తెలిపారు.

# చికిత్స పొందుతూ ట్రైనింగ్ కానిస్టేబుల్ ఆంజనేయులు మృతి





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రానికి చెందిన పాలకుర్ల ఆంజనేయులు తండ్రి సత్తయ్య కానిస్టేబుల్‌గా హైదరాబాదులోని గోషామహాల్ ట్రైనింగ్ సెంటర్‌లో ట్రైనింగ్ తీసుకుంటూ సెలవుల్లో భాగంగా 25వ తేదీ చింతపల్లి గ్రామానికి వచ్చారు. 28వ తేదీ బుధవారం నాడు స్నానం చేస్తానని వ్యవసాయ పొలం వద్ద ఉన్న బావి దగ్గరికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు వెతకగా పురుగుల మందు తాగి ఉన్నాడు. కుటుంబ సభ్యులు వెంటనే మాల్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. తర్వాత మెరుగైన చికిత్స కోసం బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈరోజు శుక్రవారం చనిపోయినట్టు చింతపల్లి పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపారు. తండ్రి పాలకుర్ల.సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్సై బి .యాదయ్య తెలిపారు.

# గ్రామస్థాయిలో బిజెపిని బలోపేతం చేయాలి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల సభ్యత్వ నమోదు వర్క్ షాప్ బిజెపి మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు శివర్ల. రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి .సురేశ్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ నుండి దేశవ్యాప్తంగా జరిగే భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అంతా కష్టపడి పని చేసి ప్రతి బూతులో కనీసం 200 మందిని సభ్యులుగా చేర్పించాలని అన్నారు. రాబోయే రోజుల్లో గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి బూతు, ప్రతి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను సభ్యులుగా నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో.బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి. అనిల్ రెడ్డి, ఓబీసీ .సెల్ జిల్లా కార్యదర్శి వెన్నమ్ శేఖర్ ,మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు. మహేష్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు క్రాంతి రెడ్డి, గంగల వెంకటయ్య, బీజేవైఎం. మండల అధ్యక్షులు కుందేళ్ళ శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి గజ్జె. అభినవ్ గౌడ్,అంజి,పాలకుర్ల .రాజు,గడ్డి .మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు గ్రహీతకు సన్మానం

నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధన శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీలలో సూర్యఫోటోగ్రాఫర్ చిలుముల నరేందర్ అవార్డు గెలుపొందినందుకు నల్గొండ జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆనందం వ్యక్తం చేస్తూ శుక్రవారం నల్గొండ పట్టణంలోని రామాలయంలో సాంప్రదాయంగా శాలువాలతో సత్కరించి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజల కోసం కార్మిక కర్షకుల సమస్యల పట్ల వారి జీవన పరిమాణాలను అందమైన ఫోటోలతో వారు పడుతున్న కష్టాలను బంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతారని అన్నారు ఒక్కఫోటో గడిచిన కాలాన్ని జ్ఞాపకం చేస్తున్నదని తెలిపారు. వారు చేస్తున్న పోరాటానికి అవార్డులు రావడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ జిల్లా రాజశేఖర్, నాయకులు సాగర్ నాయక్, వెంకన్న, శంభురెడ్డి, యాదయ్య, తదితరులు ఉన్నారు.

# వేరుపరచిన పశువీర్యంతో పుట్టే ప్రతీ దూడ రేపటి పాడి గేదే

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో ఇకనుండి పశువుల కృత్రిమ గర్భధారణకు ఆడదూడల పుట్టుకకు వేరుపరచిన విర్యనాళికల వాడకం అందుబాటులోకి తేవడం జరిగింది అని అది తొలిగా కోదాడకి చెందిన బచ్చలికూర వెంకటేశ్వర్లు అనే పశుపోషకుని తొలిచూలు గేదెపడ్డకి కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో శుక్రవారం కృత్రిమ గర్భధారణ కొరకు సెక్స్ సార్టెడ్ సెమెన్ ఉపయోగించినట్లు అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య తెలిపారు. ఒక మోతాదు విర్యనాళిక ఖరీదు 1000 రూపాయలు మాత్రమేనని,అందులో 75 శాతం ప్రభుత్వ సబ్సిడీ పోను రైతు వాటాగా 250 రూపాయలు మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని, ఒక పశువుకి రెండు ఎదల్లో రెండు మోతాదుల వీర్యం ఇచ్చినా సుడి నిలవకపోతే రైతు చెల్లించిన రూపాయలు 500 తిరిగి క్యాష్ బ్యాక్ పద్ధతితో రైతు ఖాతాకి చెల్లించడం జరుగుతుంది అని తెలిపారు. ఒకవేళ సూడి నిలిచి మగదూడ పుట్టినట్లైతే రైతుకి 250 రూపాయలు తిరిగి చెల్లిస్తామన్నారు.

# సీజనల్ వ్యాదులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి




మునుగోడు, మేజర్‌న్యూస్ : సీజనల్ వ్యాదులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి మండల వైద్యాధికారులను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎన్.నర్మదాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో విష జ్వరాలు, చికెన్ గున్యా, డెంగ్యూ వ్యాధులు విస్తరించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మునుగోడు మండలంలో జ్వరాలు, డెంగ్యూ, చికెన్ గున్యా కేసులు వస్తున్నాయని, వాటిని అరికట్టే విధంగా ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు. వర్షాకాలంలో వర్షపు నీరు నిల్వ ఉన్నచోట దోమలు రాకుండా దోమల మందు పిచికారి చేయాలని కోరారు. ఈ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అంతేకాకుండా ప్రజలు కాచి వడబోసిన నీరును త్రాగాలని, బయట ఆహారము తీసుకోకుండా, మన ఇంట్లోనే ఆహారాన్ని తయారు చేసుకుని తినాలని, జ్వరం వచ్చిన వెంటనే హాస్పిటల్స్‌కి వెళ్లి తగిన చికిత్సలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, డివైఎఫ్ఐ మండల నాయకులు కట్ట వెంకన్న, వంశీ, శివ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతో భరోసా

## - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతో భరోసా ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమన పల్లి సైదులు అన్నారు. శుక్రవారం మండలంలోని సింగారం గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది సిఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నేరటి శ్రీకాంత్ కూతురు మహాలక్ష్మికి 38 వేలు, మునగాల ప్రేమ్ కుమార్ భార్య మమతకు 10 వేలు, మునగాల యాదమ్మకు 16 వేల రూపాయల చొప్పున మంజూరు అయిన చెక్కులను కాంగ్రెస్ సిపిఐ నాయకులతో కలిసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జిల్లా లక్ష్మమ్మ వెంకటేశం, పోగుల జానకి ప్రకాశ్, ఉప్పునూతల రమేష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంభం వెంకట్ రెడ్డి, పగిల్ల శ్రీనివాస్, కందుకూరి శంకర్, కోరే సైదులు కుంభం లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో రైతు మరణం

గుండాల, మేజర్‌న్యూస్ ః మాజీ పాల సెంటర్ చైర్మన్ యెగమటి సుదర్శన్ రెడ్డి ఆకస్మిక గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం అని గ్రామస్తులు చింతిస్తున్నారు. శుక్రవారం నాడు 10 గంటలకు వ్యవసాయ క్షేత్రం దగ్గర యెగమటి సుదర్శన్‌రెడ్డి 73 గుండెపోటుతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి బంధువులకు సమాచారం అందించారు. రైతు విషాద మృతి పట్ల గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని భగవంతున్ని వేడుకున్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

## - బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కిస్టాపురం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో గౌడ పెద్దల ఆధ్వర్యంలో కాటమయ్య బోనాలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథులుగా హాజరైన ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం దేవాలయంలో స్వామీ వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని గౌడ కులస్తులు ఆరాధ్య దైవమైన కంఠ మహేశ్వర స్వామికి అంగరంగ వైభవంగా బోనాలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ జడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్, మునుగోడు బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రచార కార్యదర్శి సురిగి నరసింహ గౌడ్, మునుకుంట్ల మల్లయ్య గౌడ్, మునుకుంట్ల పరమేష్ గౌడ్, అనందుల శంకరయ్య, సురిగి రమేష్, జాజుల పెద్ద యాదయ్య, సురిగి రాగవులు, పంతంగి గిరి, మునుకుంట్లా సత్తయ్య, పంతంగి రాజు ,పంతంగి రవి,మునుకుంట్ల లింగయ్యా, జాజుల చిన్న లింగస్వామి, మునుకుంట్ల శ్రీను, మునుకుంట్ల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీకై గ్రామాల్లో కుంటంబ నిర్ధారణ సర్వే



నేరేడుగొమ్ము మేజర్ న్యూస్ః పంట రుణం తీసుకొని ఉండి రేషన్ కార్డు లేని కారణంగా లబ్ధి పొందనటువంటి రైతు సోదరుల కొరకై గ్రామాల్లో వ్యవసాయ అధికారులు తేదీల వారిగా సర్వే చేయడం జరుగుతుంది. అందులో భాగంగా శుక్రవారం కొత్తపల్లి గ్రామం నందు రేషన్ కార్డు లేనటువంటి పంట రుణం తీసుకొన్న అర్హుల వివరాలు కుటుంబ నిర్ధారణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఏడిఏ శ్రీ లక్ష్మీ సందర్శించి రేషన్ కార్డు లేనటువంటి అర్హత కలిగిన రైతులు వ్యవసాయ అధికారులకు సహకరించి కుటుంబ నిర్ధారణ సర్వేను విజయవంతం చేయవలసిందిగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము క్లస్టర్‌కి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఈవో కే వెంకటేష్, అదే విధంగా పెద్దమునిగల్ క్లస్టర్ ఏఈవో భారతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేసిన వేదిరే బ్రదర్స్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన బోయపర్తి మారమ్మ భర్త శంకరయ్య అనారోగ్యంతో బాధపడుతూ నల్గొండ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వేదిరే బ్రదర్స్ హాస్పిటల్ కి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని రూ.10,000 ఆర్థిక సహాయం చేసినారు. కొంపల్లి గ్రామంలో ఏ పేదవాడికి ఆపద వచ్చిన సహాయ సహకారాలు అందిస్తున్న వెదిరే బ్రదర్స్‌ని పలువురు అభినందించినారు.

# నీటిపారుదల శాఖ పనులపై సమీక్ష సమావేశంలో మంత్రులతో పాల్గొన్న

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శుక్రవారం భువనగిరిలో జరిగిన భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ పనులపై ఆయన రాష్ట్ర రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి హాజరయ్యారు. హెలిపాడ్ వద్ద మంత్రులకు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసన మండలి సభ్యులు చింతపండు నవీన్ కుమార్, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జనగాం శాసనసభ్యులు పల్లా రాజశేఖర్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, మున్సిపల్ కమీషనర్ పోతాంశెట్టి వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. అనంతరం అనాజిపురం శివారులోని బునాదిగాని కాలువను మంత్రి శాసనసభ్యులతో కలిసి పరిశీలించారు. ఈకార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భువనగిరి పార్లమెంట్ పరిధిలోని సాగునీటి పారుదల ప్రాజెక్టుల పనులను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సాగునీటితో ఆలేరు, భువనగిరి ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కోరారు. గత పది ఏళ్లలో ఏ ప్రాంతానికి కూడా నీళ్లు ఇవ్వలేదని, గంధమల్ల, బునాదిగాని కాలువ, దేవాదుల, తాపాస్ పల్లి కాలువలు త్వరితగతిన పూర్తి చేయాలి. 54,000 ఎకరాలకు నీరు అందించే 1.4 టీఎంసీల నిలువ కలిగిన గంధమల్లను 575కోట్లతో, నవాబ్ పేట కాలువ 148 కోట్లతో పూర్తి చేయాలని, తాపాస్ పల్లికి నీరు అందిస్తే రాజపేట సస్యశ్యామలం అవుతుందని, కొండపోచమ్మ సాగర్ ద్వారా ఇంకా 20 చెరువులు నింపే అవకాశం ఉందని, ఆ పనులు చేపట్టాలని, యాదగిరిగుట్ట గండి చెరువుకు కూడా నీరు ఇవ్వాలని కోరారు.